## ఉమ్మడి జిల్లా ఖోఖో సీనియర్ క్రీడాకారుల ఎంపికలు

సుభాష్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా ఖోఖో సీనియర్ పురుష, మహిళల ఎంపికలను ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఖోఖో అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా సెక్రెటరీ అతీక్ ఉల్లా తెలిపారు. కామారెడ్డిలోని సీవోఏఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభకనబర్చిన క్రీడాకారులు నవంబరు 6 నుంచి 9 వరకు పెద్దపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం నాగేశ్వర్‌రావు 8555996271 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



# ఆనంద రవళి దీపావళి



- జిల్లాలో సందడిగా మారిన మార్కెట్
- జోరందుకున్న టపాసుల విక్రయాలు
- బంతిపూలు, పూజా సామగ్రికి గిరాకీ
- నేడు దీపావళి వేడుకలు
- లక్ష్మీ పూజలకు సర్వం సిద్ధం

జిల్లా ప్రజలు దీపావళిని ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. సోమవారం లక్ష్మీదేవి పూజలను నిర్వహించడానికి వాణిజ్య సంస్థలు, దుకాణాదారులు, ప్రజలు ఏర్పాట్లు చేసుకున్నారు. నోరూరించే మిఠాయిలు, టపాసుల కొనుగోలు చేశారు. దుకాణాలను విద్యుత్ కాంతులతో వెలిగిపోయే విధంగా ముస్తాబు చేశారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగకు అవసరమైన వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. వ్యాపార సముదాయాల వారు కొత్త పుస్తకాలు, పెన్నులతో పాటు లక్ష్మీపూజకు కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేయడంతో పాటు పూలు, పండ్లు, పేలాలు, బత్తీసలు వంటి వస్తువులను కొనుగోలు చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నిజామాబాద్


కొనుగోలుదారులతో కిక్కిరిసిన నగరంలోని గంజ్


టపాసుల దుకాణం వద్ద విక్రయాలు..




పూలు, పూజ సామగ్రి కొనుగోలు చేస్తూ..

# రియాజ్ అరెస్ట్


పోలీసుల అదుపులో నిందితుడు రియాజ్

- సారంగపూర్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పట్టుకునే క్రమంలో సామాన్యులపై దాడి చేసిన రియాజ్
- ఎన్‌కౌంటర్ వార్తలను ఖండించిన పోలీసు కమిషనర్ సాయిచైతన్య
- గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్

నిజామాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను అతికిరాతకంగా హత్య చేసిన నిందితుడు రియాజ్‌ను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపూర్ ప్రాంతంలో గాలింపు బృందాలు రియాజ్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఉదయం నుంచి ఆ ప్రాంతంలో రియాజ్ ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు జల్లెడ పట్టారు. నిందితుడు రియాజ్ పాడైపోయిన లారీ క్యాబిన్‌లో దాక్కున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడిని పట్టుకునే క్రమమంలో తప్పించుకునే యత్నం చేశాడు. ఇంతలో పోలీసులు అక్కడే ఉన్న స్థానికులకు రియాజ్‌ను పట్టుకోవాలని సూచించగా ఆసీఫ్ అనే వ్యక్తి రియాజ్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో రియాజ్, ఆసిఫ్‌ల మధ్య పెనుగులాట జరగడంతో అతనిపై రియాజ్ కత్తితో దాడి చేశాడు. దీంతో పోలీసులు వెంటనే రియాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయాలపాలైన ఇద్దరిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

### ఎన్‌కౌంటర్ అవాస్తవం..

కానిస్టేబుల్ ప్రమోద్ హత్యకేసులో నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేసినట్లు వచ్చిన వార్తలను పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఖండించారు. రియాజ్‌ను అరెస్టు చేశామని ప్రస్తుతం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని సీపీ తెలిపారు. రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేసినట్లు సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని సీపీ స్పష్టం చేశారు.


రియాజ్ దాడిలో గాయపడ్డ ఆసీఫ్

### ఉదయం నుంచి హైడ్రామా..

ఆదివారం ఉదయం నుంచి హత్య కేసు నిందితుడు రియాజ్ విషయంలో హైడ్రామా కొనసాగింది. సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను శుక్రవారం రాత్రి వినాయక్ నగర్ ప్రాంతంలో కత్తితో పొడిచి హత్య చేసి పరారైన రియాజ్ శనివారం సాయంత్రం నగరంలోని బాబన్‌సహాబ్ పహడ్ ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రియాజ్ పోలీసుల కంటపడటంతో పోలీసులు అతన్ని పట్టుకునే క్రమంలో పక్కనే ఉన్న నిజాంసాగర్ కెనాల్‌లో దూకి పరారయ్యాడు. నిజాంసాగర్ కెనాల్ పక్కన రియాజ్ వాడిన బైక్ ఉండటంతో ఆ ప్రాంతంలోనే రియాజ్ ఉన్నాడని పక్కా సమాచారంతో సారంగపూర్ ప్రాంతాన్ని పోలీసులు ప్రత్యేక బలగాలతో శనివారం రాత్రంతా కూంబింగ్ నిర్వహించారు. కాగా, బాబన్‌సహాబ్ పహడ్‌లో కొన్ని అవసరాల కోసం కిరాణా షాపులో సామగ్రి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇడ్లీ కోసం రియాజ్ నిజాంసాగర్ కెనాల్ వద్ద వేచి ఉన్నాడనే సమాచారంతో పోలీసులు అతన్ని చుట్టుముట్టే క్రమంలో అతను నిజాంసాగర్ కెనాల్‌లో దూకి పరారయ్యాడు. సారంగపూర్ అటవీ ప్రాంతంలో రియాజ్ దాక్కున్నట్లు సమాచారం అందడంతో శనివారం రాత్రంతా పోలీసులు డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం నుంచి పోలీసులు సారంగపూర్ అటవీ ప్రాంతంలో నలుదిక్కుల నుంచి తనిఖీలు నిర్వహించారు. సారంగపూర్, డెయిరీఫామ్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో ఉన్న పాడైపోయిన లారీ క్యాబిన్‌లో దాక్కున్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకునే క్రమంలో సామాన్యులపై కూడా రియాజ్ కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో పోలీసులు రియాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు.



రియాజ్ దాక్కుంది ఈ లారీ క్యాబిన్‌లోనే..


సారంగపూర్ ప్రాంతంలో పోలీసుల కూంబింగ్


రియాజ్ చికిత్స పొందుతున్న ఆస్పత్రిలో పోలీసుల పహారా


మెమొంటో అందజేస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

## ధ్యాన మందిరంలో సంబురాలు

ఆర్మూర్ టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నవనాథ సిద్దులగుట్ట సిద్దేశ్వ పిరమిడ్ ధ్యాన మందిరంలో 108 రోజులు, 108 గ్రామాల విజయోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పీఎస్ ఎస్‌ఎం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ సాయికృష్ణారెడ్డి రూపొందించిన ప్రతీ రోజు మూడు గంటల ధ్యానం, శాకాహారం గురించి నిర్వహించినందుకు వండర్ బుక్‌ఆఫ్ వరల్డ్ వారు గుర్తించి సాయికృష్ణరెడ్డికి అవార్డు, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు చైర్మన్ విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎం.రాజేందర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మీ, ధ్యాన జగత్, కేశవరాజు, ఎనుగు తిరుమల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు
# గడువు పెంపు

- ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం
- 27న లక్కీడ్రా

సుభాష్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల టెండర్లకు గడువు పెంచుతూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిరణ్ ఉత్తర్వులు శనివారం అర్ధరాత్రి తర్వాత ఉత్తర్వులను జారీ చేశారు. అప్పటి వరకు దరఖాస్తులు నమోదు ప్రక్రియ కొనసాగింది. నూతన ఉత్తర్వులు ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈనెల 27న నగరంలోని భారతీగార్డెన్‌లో లక్కీడ్రా తీయనున్నారు. ఎక్సైజ్ శాఖ 2025-27 సంవత్సరానికి సంబంధించిన మద్యం షాపుల కోసం దరఖాస్తులను సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు స్వీకరణకు గుడువు ఉండగా 18వ తేదీన తెలంగాణ బంద్ ఉండటంతో దరఖాస్తుదారుల విన్నపాలతో ఈనెల 23 వరకు పొడగిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి తెలిపారు. గతంతో పోలిస్తే దరఖాస్తులు తక్కువగా రావడంతోనే దరఖాస్తుల స్వీకరణ సమయాన్ని పొడిగించారు. జిల్లా వ్యాప్తంగా 102 మద్యం దుకాణాలకు గత టెండర్లలో 3759 దరఖాస్తులు రాగా, ప్రస్తుతం 2633 దరఖాస్తులు మాత్రమే నమోదు అయ్యాయి. నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో 2వేలకు పైగా దరఖాస్తులు నమోదు కాగా ప్రస్తుతం 908 దరఖాస్తులు నమోదు అయ్యాయి. సగానికి సగం దరఖాస్తులు రాకపోవడంతో దరఖాస్తు తేదీలను పొడిగించినట్లు తెలుస్తోంది.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి


కమ్మర్‌పల్లిలో రాస్తారోకో చేస్తున్న ఉప్లూర్ గ్రామ రైతులు

- కమ్మర్‌పల్లి జాతీయ రహదారిపై ఉప్లూర్ రైతుల ఆందోళన

కమ్మర్‌పల్లి, అక్టోబరు 19: (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం మొక్కజొన్న, సోయా పంటల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి దళారుల బారి నుంచి రైతులను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని ఉప్లూర్ రైతులు మండల కేంద్రంలోని చౌట్‌పల్లి చౌరస్తావద్ద జాతీయ రహదారిపై అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతునాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న, సోయాబిన్ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత్యంతరంలేక దళారులకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడి ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే యాసంగిలో కొనుగోలు చేసిన సన్నవడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పోలీసులు రైతులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.


మాట్లాడుతున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్

## ఆర్థిక దోపిడీని ఐక్యంగా ప్రతిఘటిద్దాం

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దేశాయి బీడీ యాజమాన్యం కార్మికుల వద్ద చేస్తున్న ఆర్థిక దోపిడీని ఐక్యంగా ప్రతిఘటిద్దామని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, బీడీ కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు పోశెట్టి అన్నారు. ఆదివారం పట్టణంలోని కుమార్ నారాయణ్ భవన్‌లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. దేశాయి బ్రదర్స్ కార్మికుల వద్ద దోచుకున్న డబ్బును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఏఐయూకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవరాం, నూర్జహాన్, రమేష్‌బాబు, ముత్తెన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు దశాబ్దాలుగా పోరాటం

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పౌరహక్కుల సంఘం ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పౌరహక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గడ్డం లక్ష్మణ్, నారాయణరావు అన్నారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా 17వ మహాసభ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సభ వారు మాట్లాడారు. సంఘం ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూనే ప్రజలతో కలిసి హక్కుల ఉద్యమాన్ని నిర్వహించిందన్నారు. కార్మిక, కర్షక పోరాటాలు, కనీస భావప్రకటన స్వేచ్ఛ ప్రశ్నించేటటువంటి ఎన్నో విషయాల్లో పౌరహక్కుల సంఘం ప్రజల పక్షాన నిలబడిందని పేర్కొన్నారు.

# 'మారుతి విక్టోరిస్' విడుదల

సుభాష్‌నగర్, అక్టోబరు19 (ఆంధ్రజ్యో తి): నూతన మారుతి విక్టోరిస్ కారును ఆదివారం విడుదల చేశారు. వినియోగదారులకు వరుణ్ మోటార్స్ జనరల్ మేనేజర్ రమణ గుప్త, ఏజీఎం సుమన్ ఈ కారును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విక్టోరిస్ అనేది ఎస్‌యూబీ సెగ్మెంట్ యొక్క మారుతి సుజికి ఎరినాలో మల్టిపుల్ ఆప్షన్స్ ఫ్యూచర్స్‌తో మొదటిసారిగా ఇండియాలో లాంచ్ చేశామన్నారు. ఇందులో కేసిరిస్ ఇంజన్, ఫస్ట్ పవర్ ఫుల్ ఇంజన్ ఇవ్వడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ హైబ్రీడ్, స్మార్ట్ హైబ్రీడ్, సీఎన్‌జీ, ఆల్‌గ్రిప్ టెక్నాలజీతోపాటు 5స్టార్ రేటింగ్‌తో గ్లోబల్, బ్రాండ్‌తో ఈ కారు మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. 6 ఎయిర్ బ్యాగ్స్ స్టాండెడ్ నుంచి ఇవ్వడం జరిగిందన్నారు. కారు సీఎన్‌జీలో లీటరుకు 27కి.మీ, ఆల్‌గ్రిప్‌లో 19 కి.మీ, స్ట్రాంగ్ హైబ్రీడ్ లో 28.65 కి.మీ మైలేజీ ఇస్తుందన్నారు. ప్రారంభ ధర రూ.10,49,000 నుంచి రూ.19,98,900 వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలుదారుడికి వాహనం అందజేస్తున్న వరుణ్ మోటార్స్ జీఎం రమణగుప్త

## కానిస్టేబుల్ మృతికి సంతాపంగా నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ

సుభాష్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ ప్రమోద్ మృతికి సంతాపంగా మాలమహానాడు, మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి అమరవీరుల సాయుధ పోరాట స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ అలుక కిషన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దేవిదాస్ మాట్లాడుతూ ప్రదీప్‌ను హత్య చేసిన నిందితుడు రియాజ్‌ను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు వినయ్‌కుమార్, ఉదయ్‌కుమార్, చంద్రకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివపార్వతుల విగ్రహాలు ఉంచి కల్యాణాన్ని జరిపారు. అర్చకులు శేఖర్‌శర్మ వేద మంత్రాలు పఠించగా ప్రధాన అర్చకుడు సుహాస్ శాఖాయ్, మకరంద్ శాఖాయ్, నీలేష్‌లు కల్యాణ తంతును శాస్త్రోక్తంగా చేశారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరికి తీవ్ర గాయాలు

బోధన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని బైపాస్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేపడుతున్నామని రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, రైతులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు
దీపావళి శుభాకాంక్షలు
సుంకెట రవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మర్‌పల్లి
వేణుగోపాల్ యాదవ్ టీపీసీసీ అధికారప్రతినిధి
ఏలేటి గంగాధర్ డీసీసీ అధికార ప్రతినిధి
పడిగెల ప్రవీన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు హాసాకొత్తూర్
పాలెపు నర్సయ్య కమ్మర్‌పల్లి ఏఎంసీ చైర్మన్
తిప్పిరెడ్డి శ్రీనివాస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి కమ్మర్‌పల్లి
అబ్దుల్ రఫీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హాసాకొత్తూర్
తక్కూరి దేవేందర్ జిల్లా కార్యదర్శి ఉప్లూర్
బోనగిరి భాస్కర్ యూత్ అధ్యక్షులు ఉప్లూర్
సుంకెట బుచ్చన్న కమ్మర్‌పల్లి ఏఎంసీ వైస్ చైర్మన్
నిమ్మ రాజేంద్రప్రసాద్ గ్రామశాఖ అధ్యక్షులు, కమ్మర్‌పల్లి
రేవతి గంగాధర్ గ్రామశాఖ అధ్యక్షులు హాసాకొత్తూర్
పుప్పాల నర్సయ్య అమీర్‌నగర్
శ్రీరాముల మురళి బషీరాబాద్
నూకల బుచ్చి మల్లయ్య మండల పార్టీ కోశాధికారి కమ్మర్‌పల్లి
తెడ్డు రమేష్ హాసాకొత్తూర్
సల్లూరి గణేష్ గౌడ్ కమ్మర్‌పల్లి
ఉట్నూర్ ప్రదీప్ కమ్మర్‌పల్లి
సుంకెట శ్రీనివాస్ కమ్మర్‌పల్లి
వేముల గంగారెడ్డి కమ్మర్‌పల్లి
సింగిరెడ్డి శేఖర్ కమ్మర్‌పల్లి
బద్దం రమేష్ రెడ్డి మాజీ సర్పంచ్, ఉప్లూర్
అజ్మత్ హుస్సేన్ కమ్మర్‌పల్లి
రాములు నాయక్ కమ్మర్‌పల్లి
కొమ్ముల రవీందర్ ఉప్లూర్
చింతకుంట శ్రీనివాస్ ఉప్లూర్
బద్దం తిరుపతిరెడ్డి ఉప్లూర్
దూలూరు కిషన్ గౌడ్ కమ్మర్‌పల్లి
సక్కరం నారాయణ బషీరాబాద్
గోపిడి లింగారెడ్డి హాసాకొత్తూర్
గడ్డం సంతోష్ హాసాకొత్తూర్
మారంపల్లి ఆశన్న బషీరాబాద్
నలిమెల గంగారెడ్డి హాసాకొత్తూర్
గోపిడి రాజేష్ హాసాకొత్తూర్
ఏనుగు మనోహర్ హాసాకొత్తూర్
ఎన్నెల దేవేందర్ బషీరాబాద్
తిప్పిరెడ్డి జనపతిరెడ్డి కోనాపూర్
కొమ్ముల రాజేందర్ చౌటపల్లి
సూర స్వామి చౌటపల్లి
వెంకటి గణేష్ నర్సాపూర్
పోడెండ్ల సంజీవ్ యాదవ్ నర్సాపూర్
నేరెల్ల రమేష్ గౌడ్ నర్సాపూర్
చిన్నోళ్ల రెడ్డి కోనాపూర్
చెప్యాల గంగరాజం కోనాపూర్
టేకుల జలంధర్ కోనాపూర్
కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


జై తెలంగాణ !
తెలంగాణ అమరవీరులకు జోహార్లు....
జై జై తెలంగాణ !!
ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మహిళలకు, అధికారులకు
దీపావళి శుభాకాంక్షలు
రేగుంట దేవేందర్ మండల పార్టీ అధ్యక్షులు కమ్మర్‌పల్లి
దాసరి భాస్కర్ యాదవ్ రాష్ట్ర నాయకులు
బద్దం చిన్నారెడ్డి రాష్ట్ర నాయకులు
గడ్డం స్వామి మాజీ సర్పంచ్, కమ్మర్‌పల్లి
కాలేరి శేఖర్ మాజీ వైస్ ఎంపీపీ కోనాసముందర్
పిప్పెర అనిల్ మాజీ ఎంపీటీసీ ఉప్లూర్
మలావత్ ప్రకాష్ నాయక్ ఏఎంసీ మాజీ చైర్మన్
ఏనుగు రాజేశ్వర్ మాజీ ఉప సర్పంచ్ హాసాకొత్తూర్
నోముల నరేందర్ రైస.స. అధ్యక్షులు హాసాకొత్తూర్
బోడ దేవేందర్ మండల బీసీసెల్ అధ్యక్షులు
ఏనుగు గంగారెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు
కుంట ప్రతాప్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ చౌటపల్లి
సామ బాపురెడ్డి పీఏసీఎస్ చైర్మన్ కోనాసముందర్
బడాల రమేష్ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ కోనాపూర్
ఆకుల రాజన్న పీఏసీఎస్ వైస్‌చైర్మన్ అమీర్‌నగర్
అవారి మురళి గ్రామశాఖ అధ్యక్షులు ఉప్లూర్
బైకని మహేష్ గ్రామశాఖ అధ్యక్షులు బషీరాబాద్
కొంటికంటి నరేందర్ గ్రామశాఖ అధ్యక్షులు కమ్మర్‌పల్లి
కోరె నర్సయ్య సీనియర్ నాయకులు కమ్మర్‌పల్లి
మైలారం సుధాకర్ మాజీ ఎంపీటీసీ కమ్మర్‌పల్లి
ఏనెడ్ల రవీందర్ ఉప్లూర్
మానం సాయన్న చౌటపల్లి
బక్కూరి గోపి మాజీ సర్పంచ్ హాసాకొత్తూర్
ఇంద్రాల రాజేందర్ కోనా సముందర్
జగసంద్రం లక్ష్మీనర్సయ్య కోనా సముందర్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోటగిరి ఉమ్మడి మండల ప్రజలకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్మికులకు, మహిళలకు దీపావళి శుభాకాంక్షలు
శంకర్ పటేల్ రైస్‌మిల్ అసోసియేషన్ నాయకులు కోటగిరి
మాశెట్టి గణేష్ బాలాజీ ట్రేడర్స్ & తిరుమల బాలాజీ ఇండస్ట్రీస్, కోటగిరి
సుబ్బారావు శ్రీలక్ష్మీబాలాజీ రైస్‌మిల్ కోటగిరి
రొట్టె రవి కిరణ్ M/s.శ్రీ వీరభద్ర ఆగ్రో ఇండస్ట్రీస్, ఎత్తొండ
మాశెట్టి నర్సయ్య భారత్ కిసాన్ ఆగ్రో ఇండస్ట్రీస్ కోటగిరి
అల్లం సునీల్ ఓం సాయి రైస్‌మిల్ కోటగిరి
శ్రీనివాస్ రెడ్డి శ్రీ మహాలక్ష్మీ ట్రేడర్స్ హంగర్గ ఫారం
బిచ్చు శేఖర్ శ్రీరామ ఇండస్ట్రీస్ హంగర్గ
నీల బాలకిషన్ వీరభద్ర రైస్‌మిల్ కొల్లూర్
బర్ల అఖిల్ లక్ష్మీనర్సింహ ఇండస్ట్రీస్ ఎత్తొండ
శిరీష్ రావు దత్తాత్రేయ ఆగ్రోస్ ఎత్తొండ
దాగం కృష్ణారెడ్డి కొత్తపల్లి
భీమ సాయిరెడ్డి సాయి గణేష్ ఇండస్ట్రీస్ కోటగిరి
సిరాజుద్దీన్ మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ గ్రీన్ ఇండియా రైస్‌మిల్, కల్లూర్
జుబేర్ అహ్మద్ G.M.K.ఇండస్ట్రీస్, కోటగిరి
జమీర్ ZMR ఇండస్ట్రీస్, కోటగిరి
మహ్మద్ అబ్దుల్ అష్ఫాక్ ఎ ఫైవ్ రైస్‌మిల్ హంగర్గ ఫారం
సిరాజ్ సిరాజ్ పారబాయిల్డ్ రైస్‌మిల్ కోటగిరి
మహమ్మద్ సొహైల్ ఖుర్షీదియా బిన్నీ రైస్‌మిల్ ఎత్తొండరోడ్, కోటగిరి
అయూబ్ ఖాన్ వికాస్ ఇండస్ట్రీస్ కోటగిరి
ఎం.డి. అన్సారి అన్సారి బిన్నీ రైస్‌మిల్ కొత్తపల్లి రోడ్, కోటగిరి
లాయక్ అహ్మద్ కరం ఇండస్ట్రీస్ పోతంగల్‌రోడ్, కోటగిరి
అతిక్ హైమద్ కరం ఇండస్ట్రీస్ పోతంగల్‌రోడ్, కోటగిరి
అన్వర్ ఖాన్ అన్వర్ బిన్నీ రైస్‌మిల్ కొల్లూర్, కోటగిరి
అబ్దుల్ రవూఫ్ ఖయ్యూం రైస్‌మిల్ కోటగిరి
ఎ. శ్రీధర్ బీఆర్ఎస్ నాయకులు బస్వాపూర్
ఎక్బాల్ A.K ఇండస్ట్రీస్ కోటగిరి
బాబు ఖాన్ కాంగ్రెస్ నాయకులు కోటగిరి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోటగిరి గ్రామ సహకార సంఘం పరిధిలోని రైతులకు, ప్రజలకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు...
కూచి సిద్దయ్య (శ్రీనివాస్) సహకారసంఘం అధ్యక్షులు, కోటగిరి
బొట్టె గజేందర్ సహకారసంఘం ఉపాధ్యక్షులు కోటగిరి
అభినందనలతో...
సహకార సంఘం డైరెక్టర్లు :
టి. అరవింద్, భీమసాయిరెడ్డి, వీరేశం, డి. శ్రీధర్, కె. లక్ష్మీ, నుజహత్ షాహీన్, కె. శ్రీనివాస్
విఠల్ సహకారసంఘం కార్యదర్శి కోటగిరి
సహకార సంఘం సిబ్బంది


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కొత్తపల్లి గ్రామ సహకార సంఘం పరిధిలోని రైతులకు, ప్రజలకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు...
డా॥ వి. సునీల్ కుమార్ చౌదరి సహకారసంఘం అధ్యక్షులు, కొత్తపల్లి
అభినందనలతో...
సహకార సంఘం డైరెక్టర్లు :
పి.లక్ష్మారెడ్డి, జి. తుకారాం, ఎ. శ్రీలత, వి.శ్రీనివాస్‌రావు, డి.కృష్ణ, జి. సురేందర్, కె.పీరాజి, జి. నిరంజనబాయి హెచ్. సుభాష్. ఎస్. శంకర్
జె. కమలేష్ సహకారసంఘం ఇంచార్జి కార్యదర్శి కొత్తపల్లి
సహకార సంఘం సిబ్బంది: వై. కనకదుర్గ, సైదయ్య, గంగారాం


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కోటగిరి మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు, ప్రజలకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలు...
గైక్వాడ్ హన్మంతు ఏఎంసీ చైర్మన్, కోటగిరి
అనిల్ కులకర్ణి ఏఎంసీ వైస్ చైర్మన్, కోటగిరి
ఏఎంసీ డైరెక్టర్లు: ఎస్. సాయిలు, ఎండి. కాలిక్, యశ్వంత్, పావని, శంకర్, ఎస్‌డి. హైమద్, శ్రీకాంత్, గంగారాం, జగన్నాథ్‌రావు, శంకర్
బట్టి శ్రీనివాస్ ఏఎంసీ కార్యదర్శి, కోటగిరి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ సాయి చైతన్య గారు సీపీ, నిజామాబాద్
శ్రీ శ్రీనివాస్ గారు ఏసీపీ, బోధన్
శ్రీ ఆర్. కృష్ణ గారు సీఐ, రుద్రూర్
కోటగిరి, పొతంగల్ మండలాల్లోని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు పోలీస్ సిబ్బందికి, అధికారులకు
దీపావళి శుభాకాంక్షలు...
సునీల్ ఎస్ఐ, కోటగిరి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విశ్వవీక్షణానికి అక్షరగవాక్షంగా చారిత్రక అవసరంగా మనముందుకు వచ్చిన ఆంధ్రజ్యోతి దినపత్రిక అనతికాలంలోనే అక్షరాలను ఆయుధాలుగా అందిస్తూ పాఠకుల గుండెల్లో నిలిచి
20వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆంధ్రజ్యోతి యజమాన్యానికి, సిబ్బందికి, రైతు సోదరులకు, ప్రజలకు విలేకరులకు బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు...
రోహిత్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి, పొతంగల్
అలీం హైమద్ మండల ప్రత్యేక అధికారి, కోటగిరి
గంగాధర్ తహసీల్దార్, కోటగిరి
శ్రీనివాస్ రెడ్డి ఎండీవో, కోటగిరి
చందర్ ఎంపీవో, కోటగిరి
క్యాకప్ప ఎంపీవో, కోటగిరి
శ్రీనివాస్‌రావు ఎంఈవో, కోటగిరి
లోల శంకర్ ఎంఈవో, పొతంగల్
గంగారాం ఈజీఎస్ ఏపీవో, కోటగిరి
భాస్కర్ ఐకేపీ ఏపీఎం, కోటగిరి
ఖాలిక్ టీఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్, కోటగిరి
నిశిత వ్యవసాయ అధికారి, పొతంగల్
రాజు వ్యవసాయ అధికారి, కోటగిరి
ఎండి. హకీర బీఆర్ఎస్ నాయకులు పొతంగల్
నవదీప్ గౌడ్ పీఆర్ ఏఈ, కోటగిరి
ధనరాజ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కోటగిరి
సాయిలు పీఆర్ ఏఈ, పొతంగల్
ఆదర్శ్ గౌడ్ హౌసింగ్ ఏఈ, కోటగిరి
సందీప్ ఏఈవో, ఎత్తొండ
సతీష్ ఏఈవో, కొత్తపల్లి
సురేష్ పశువైద్య అధికారి, కోటగిరి
ముజఫర్ బేగ్ పంచాయతీ కార్యదర్శి, కోటగిరి
చంద్రకాంత్ పంచాయతీ కార్యదర్శి, పొతంగల్
ఉమాకాంత్ పంచాయతీ కార్యదర్శి, ఎత్తొండ
కొట్టం మనోహర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కోటగిరి
షాహిద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కోటగిరి
బర్ల మధు కాంగ్రెస్ నాయకులు, కోటగిరి
రాంరెడ్డి కల్లూర్
పంచాయతీ కార్యదర్శులు :
వి.యాదవ్-అడ్కాస్‌పల్లి, బస్వాపూర్, ప్రియాంక -దేవునిగుట్టతాండ స్వాతి - ఎక్లాస్‌పూర్, కృష్ణ - కొత్తపల్లి, రాజు - లింగాపూర్, హన్మంత్‌రావు- రాంపూర్, కవిత- సుద్దులం, ఈశ్వర్- సుద్దులం తాండ, అర్చన - వల్లభాపూర్, సుచంద - యాద్గార్‌పూర్, జగదీశ్వర్ - హెగ్డోలి, క్యాకప్ప - కారేగాం, నాగార్జున గౌడ్ - దోమలెడ్గి, అనిత- హంగర్గఫారం డి. రాజలింగం- జల్లాపల్లి నవీన్- జల్లాపల్లిఫారం, ప్రతాప్ - కల్లూర్, రాజేశ్వరి- కొడిచర్ల, రంజిత- కొల్లూర్, సలావుద్దీన్ - సోంపూర్, రాము - సుంకిని, ఎండి ఎజాజుద్దీన్- టాక్లీ, కృష్ణమోహన్- హంగర్గ
ఉపాధిహామీ సిబ్బంది : కె. రాజేష్, కె. జగదీష్, ఎం. మహేష్, వి. వివేకానంద్,
ఫీల్డ్ అసిస్టెంట్‌లు : డి. శంకర్, ఎ. అంజనేయులు, ఎస్‌డి. జలాల్, కె. విజయశేఖర్, యాదవరావు, లక్ష్మణ్, దేవీసింగ్, గంగారాం, బాల్‌రాజ్, పోశెట్టి, వెంకటలక్ష్మీ నారాయణ, సాయినాథ్, శంకర్, యశ్వంత్‌రావు, ఎం. కిషన్, మారుతి, సరోజ
రేషన్ డీలర్లు : ఎం. కిషోర్ చంద్ర, ఎస్‌కె. మన్నన్, బి. సునీత, అన్వార్ హైమద్, లక్ష్మణ్, చిన్న సాయన్న అజ్మత్ సుల్తానా, ఎండి అజీజ్, ఎం. సందీప్, ఎం. రాజేశ్వర్, రాజారెడ్డి, నసీం సుల్తానా, షంషొద్దీన్, షాదుల్లా, మారుతి, కల్పన, అంజనేయులు, పార్వతి, ముస్తాక్ హైమద్, సాయి కిరణ్, ఎం. సాయిలు

# విధి నిర్వహణలో మున్సిపల్ కార్మికుడి మృతి

సుభాష్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నగర పాలకసంస్థలో పనిచేస్తున్న కార్మికుడు ఘనపురం రామకృష్ణ విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతిచెం దారు. నాగారం ప్రాంతంలోని డంపింగ్ యార్డులో చెత్తను ఖాళీ చేసి వస్తూ వాహనంలోనే ఛాతిలో నొప్పి ఉందని డ్రైవర్ నీలకంఠంకు చెప్పడంతో ఆయన అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. ప్రైవేటు అంబులెన్స్‌లో రామకృష్ణను ఆసు పత్రికి తరలించారు. అప్పటికే రామకృష్ణ మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. మృతుడు రామకృష్ణకు భార్య అనుష, కూతురు నివేదిత ఉన్నారు. రామకృ ష్ణ మృతికి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బీఎల్‌టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. రామకృష్ణ కుటుంబానికి రూ.10లక్షల ఆర్థికసహాయాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 8 మంది అరెస్టు

బోధన్,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమ్దాపూర్, చిన్న మావంది గ్రామాల్లో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు బోధన్ రూరల్ ఎస్‌ఐ మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. అమ్దాపూర్‌లో నలుగురిని పట్టుకొని, వారి నుంచి రూ.6,180, చిన్నమావందిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.5 వేలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## పిచ్చికుక్క దాడి

సిరికొండ,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): కొండూర్‌లో ఆడుకుంటున్న అద్వైత్ అనే బాలుడిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. చికిత్స నిమిత్తం సిరికొండ ఆసుపత్రికి, అక్కడి నుంచి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిరికొండలో మరో ఇద్దరు బాలలపై కుక్క దాడి చేసి, గాయపర్చింది. అలాగే ఒక గేదెను కూడా పిచ్చికుక్కలు దాడి చేసి గాయపర్చాయి. ఇలాంటి వరుస ఘటనలతో మండలవాసుల్లో ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి, కుక్కల బెడదను అరికట్టాలని తమ ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆర్మూర్ మండలం, పట్టణ, మామిడిపల్లి గ్రామ ప్రజలకు, రైతులకు, గౌడ సంఘం సభ్యులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
దీపావళి శుభాకాంక్షలు
గౌడ సంఘం - మామిడిపల్లి, ఆర్మూర్ (మం)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆలూర్ సొసైటీ పరిధిలోని సభ్యులకు, ప్రజలకు రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
దీపావళి శుభాకాంక్షలు
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. - ఆలూర్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పిప్రి సొసైటీ పరిధిలోని సభ్యులకు, ప్రజలకు రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
దీపావళి శుభాకాంక్షలు
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. - పిప్రి


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలకపాత్ర పోషిస్తూ అక్షర సమరం సాగిస్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ఆలూర్ మండల, గ్రామ ప్రజలకు, రైతులకు, మహిళలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
దీపావళి శుభాకాంక్షలు
ఆలూర్ మండల, గ్రామాల ప్రజలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, అధికారులకు, అనధికారులకు, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వేల్పూర్ మండల ప్రజలకు, రైతులకు, మహిళలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి శుభాకాంక్షలు
బీజేపీ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు-వేల్పూర్ (మం)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ రమేష్ రెడ్డి
డీసీసీబీ చైర్మన్
మోతె సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు మహిళలకు, అధికారులకు
దీపావళి
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మోతె, మం॥ వేల్పూర్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ రమేష్ రెడ్డి
డీసీసీబీ చైర్మన్
దీపావళి
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రామన్నపేట్ మం॥ వేల్పూర్


దీపావళి
వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం - వేల్పూర్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, వ్యాపారస్తులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
ది. నిజామాబాద్ మర్చంట్స్ అసోసియేషన్
శ్రద్ధానంద్ గంజ్, నిజామాబాద్ (తెలంగాణ)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, వ్యాపారస్తులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
తెలంగాణ మార్కెట్ కమిటీ ఫోరం కన్వీనర్
నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్
వ్యవసాయ మార్కెట్ కమిటీ - నిజామాబాద్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, వ్యాపారస్తులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
సెల్లర్ కమిటీ అసోసియేషన్
శ్రద్ధానంద్ గంజ్, నిజామాబాద్ (తెలంగాణ)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, వ్యాపారస్తులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
దడవాయి యూనియన్ శ్రద్ధానంద్ గంజ్, నిజామాబాద్ (తెలంగాణ)


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు, వ్యాపారస్తులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
గుమస్తా సంఘం శ్రద్ధానంద్ గంజ్, నిజామాబాద్ (తెలంగాణ)